RNI No: TGTEL/25/A2649 VOICE OF PRAJALU
వాయిస్ ఆఫ్ ప్రజలు
ప్రజల గొంతుక - నిజం కోసం.. తెలుగు దినపత్రిక
హైదరాబాద్
శనివారం 1 ఆగస్టు 2026

# న్యూ బోయిన్‌పల్లి యూనియన్ బ్యాంక్‌లో ఆధార్ ఈ-కేవైసీ అప్డేట్‌కు రూ.150 వసూళ్లు?


## ప్రజల ఆరోపణలు

సికింద్రాబాద్, జూలై 31 (వాయిస్ టుడే ప్రతినిధి): రేషన్ కార్డు ఈ-కేవైసీ గడువు సమీపిస్తుండటంతో శుక్రవారం నగరంలోని ఆధార్ నమోదు కేంద్రాలు రద్దీగా మారాయి. పలు కేంద్రాల వద్ద 40 నుంచి 80 మంది వరకు క్యూల్లో వేచి ఉన్నారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా తల్లిదండ్రులు చిన్నారులతో కలిసి ఆధార్ అప్డేట్ కోసం గంటల తరబడి నిరీక్షించాల్సిన పరిస్థితి ఏర్పడింది. కొన్ని కేంద్రాల్లో టోకెన్లు పూర్తవడంతో మరుసటి రోజు రావాలని సూచించినట్లు తెలుస్తోంది.

ఈ నేపథ్యంలో న్యూ బోయిన్‌పల్లిలోని యూనియన్ బ్యాంక్ ప్రాంగణంలో నిర్వహిస్తున్న ఆధార్ అప్డేట్ కేంద్రంలో బయోమెట్రిక్ అప్డేట్ కోసం రూ.150 వసూలు చేస్తున్నారని పలువురు ప్రజలు ఆరోపిస్తున్నారు.

అప్డేట్ ఫీజు గురించి ఆపరేటర్ రేణుశ్రీని ప్రశ్నించగా, "ఇష్టముంటే చేయించుకోండి, లేకపోతే వెళ్లండి" అని సమాధానం ఇచ్చారని బాధితులు తెలిపారు. అనంతరం కేంద్ర ఇన్‌చార్జి నరేష్‌ను ఫోన్‌లో సంప్రదించగా, "సర్వర్, పేపర్ ఛార్జీలు ఉంటాయి. రూ.150 చెల్లిస్తేనే పని అవుతుంది" అని చెప్పినట్లు ఆరోపించారు.

దీంతో చేసేదేమీ లేక కొందరు రూ.150 చెల్లించి ఆధార్ అప్డేట్ చేయించుకున్నట్లు తెలిపారు.




### నిబంధనలు ఏమంటున్నాయి?

ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం:

5-7 ఏళ్ల మధ్య మొదటి బయోమెట్రిక్ అప్డేట్ ఉచితం.

15--17 ఏళ్ల మధ్య రెండో బయోమెట్రిక్ అప్డేట్ కూడా నిర్ణీత నిబంధనల మేరకు ఉచితం.

7--15 ఏళ్ల పిల్లలకు 2026 సెప్టెంబర్ 30 వరకు బయోమెట్రిక్ అప్డేట్ ఉచితంగా అందించాల్సి ఉంది.

### ఇతర ఆధార్ సేవలకు ప్రభుత్వం నిర్ణయించిన ఫీజు మాత్రమే వసూలు చేయాలి..

అలాగే ప్రతి ఆధార్ కేంద్రంలో ఫీజుల వివరాల బోర్డు స్పష్టంగా ప్రదర్శించాలి. వసూలు చేసిన మొత్తానికి తప్పనిసరిగా రశీదు ఇవ్వాలి. రశీదులో ఫీజు వివరాలు ముద్రించబడి ఉండాలి.

### చర్యలు తీసుకోవాలంటున్న ప్రజలు

ప్రభుత్వం నిర్ణయించిన ఫీజుకు మించి వసూళ్లు జరిగితే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి విచారణ జరిపి, నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## ఉద్యోగ అవకాశాలు కల్పనలో ప్రభుత్వ బాధ్యత గణనీయం

**:- భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి**




(యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో.. వాయిస్ టుడే ప్రతినిధి):- భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.."నిన్న విద్యా రంగానికి సంబంధించిన సమావేశంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థులను లక్ష్యంగా చేసుకుని మాట్లాడలేదన్నారు. తెలంగాణలో బోధనా ప్రమాణాలను మెరుగుపరచాల్సిన అవసరం ఉందని, ఇంజినీరింగ్ పూర్తి చేసిన అనేక మంది విద్యార్థులు అవసరమైన నైపుణ్యాలు (నైపుణ్యాలు) లేక ఉపాధి అవకాశాలను పొందడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనే విషయాన్ని ప్రస్తావించారు. విద్యా వ్యవస్థను పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దుతూ స్కిల్ డెవలప్‌మెంట్‌పై దృష్టి పెట్టాలన్నదే ఆయన ఉద్దేశం.అయితే, ముఖ్యమంత్రి వ్యాఖ్యలను కేటీఆర్ రాజకీయ ప్రయోజనాల కోసం వక్రీకరించే ప్రయత్నం చేస్తున్నారు. కేటీఆర్ తన తండ్రి రాజకీయ వారసత్వం వల్ల రాజకీయాల్లోకి వచ్చారనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. మరోవైపు, ప్రపంచ చరిత్రలో అబ్రహాం లింకన్, విన్‌స్టన్ చర్చిల్ వంటి గొప్ప నాయకులు ఉన్నత విద్య కంటే తమ నాయకత్వం, దూరదృష్టి, సంకల్పబలంతో చరిత్రలో నిలిచారు. నాయకత్వాన్ని నిర్ణయించేది కేవలం విద్యార్హతలు కాదు, ప్రజల కోసం పనిచేసే సామర్థ్యం, విజన్ మరియు ప్రజల విశ్వాసమే." అన్నారు.



## ప్రజా నాయకుడు.. ప్రజాభిమాని..మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి.. లేకపోవడం తెలంగాణ ప్రజలకు తీరని లోటు

**- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి**

(యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో.. వాయిస్ టుడే ప్రతినిధి ):- నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అంతిమయాత్రలో మాజీ మంత్రి దీ=హా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకంట్ల జగదీశ్ రెడ్డితో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అంతిమయాత్రలో మాజీ మంత్రి దీ=హా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకంట్ల జగదీశ్ రెడ్డి,బీఆర్ఎస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొని మృతదేహం పై పుష్పగుచ్చాలు నివాళులర్పించారు.ఈ సందర్భంగా చింతల వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ,పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రజలకు అంకితభావంతో సేవలందించిన నాయకుడని కొనియాడారు. ఆయన మరణం తెలంగాణ రాజకీయాలకు, ప్రజలకు తీరని లోటని పేర్కొంటూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.అంతిమయాత్రలో పలువురు ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.




## కన్నెపల్లి పంప్‌హౌస్‌ను ప్రారంభించి, కొండపోచమ్మ సాగర్, బస్వాపూర్ రిజర్వాయర్లను నింపి.. సూర్యాపేట జిల్లాకు నీళ్లివ్వాలి

**- మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి**

(యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో.. వాయిస్ టుడే ప్రతినిధి):- కాళేశ్వరంపై కాంగ్రెస్ సర్కార్ విషప్రచారం చేస్తూనే.. కాళేశ్వరంలోని నందిమేడారం, గాయత్రి పంప్‌హౌస్‌ల ద్వారానే ఎల్లంపల్లి నుండి మిడ్ మానేరుకు నీటిని తరలిస్తుందని మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి అన్నారు. ఎస్ఆర్ఎస్పీ నిండే పరిస్థితి లేదు కాబట్టి, వెంటనే కన్నెపల్లి పంప్‌హౌస్‌ను ప్రారంభించి,కొండపోచమ్మ సాగర్, బస్వాపూర్ రిజర్వాయర్లను నింపి..మా సూర్యాపేట జిల్లాకు నీళ్లివ్వాలని డిమాండ్ చేస్తున్నామని మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి పత్రిక సమావేశంలో పేర్కొన్నారు. ఈ విలేకరుల సమావేశంలో బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్సీ తక్కలపల్లి రవీందర్ రావు, నెవురి ధర్మేందర్ రెడ్డి, పల్లా ప్రవీణ్ రెడ్డి, పడాల సతీష్, తుంగ బాలు తదితరులు పాల్గొన్నారు.

## ఫలించిన వరుణ యాగం.. కరుణించిన వరుణుడు



జూబ్లీహిల్స్ 31 జులై (వాయిస్ టుడే) శ్రీనగర్ కాలనీ డివిజన్‌లో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో జూలై 24న జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి ప్రజలకు సుభిక్షం కలగాలని సంకల్పిస్తూ వైదిక పండితుల ఆధ్వర్యంలో ఘనంగా వరుణ యాగం నిర్వహించారు. యాగం అనంతరం రాష్ట్రవ్యాప్తంగా, ముఖ్యంగా హైదరాబాద్ నగరంలో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తుండటంతో భక్తులు, స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం, రైతుల శ్రేయస్సు, నీటి వనరుల సమృద్ధి కోసం నిర్వహించిన ఈ వరుణ యాగం ఫలించిందని, దైవానుగ్రహంతో వర్షాలు కురుస్తున్నాయని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఈ సందర్భంగా ప్రజలు రాష్ట్రంలో పుష్కలంగా వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.



## ప్రతి పౌరుడు తన పేరు ఓటరు జాబితాలో ఉందో లేదో నిర్ధారించుకొని.. ప్రతి ఒక్కరూ ఓటును వినియోగించుకోవాలి

**- బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి**

(యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో.. వాయిస్ టుడే ప్రతినిధి ):- భువనగిరి మండలం అనంతరం గ్రామంలో బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి ఎస్ ఐ ఆర్ పైన గ్రామ బి ఎల్ ఏ బూత్ స్థాయి ఏజెంట్‌లకు ఓటు మన రాజ్యాంగం కల్పించిన అత్యంత విలువైన హక్కు. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసే శక్తి ప్రతి ఓటులోనే ఉందన్నారు. కాబట్టి ప్రతి అర్హత కలిగిన పౌరుడు తన పేరు ఓటరు జాబితాలో ఉందో లేదో ఒకసారి నిర్ధారించుకొని, "మీ ఒక్క ఓటు... మన సమాజ భవిష్యత్తును నిర్ణయిస్తుంది. కాబటి అందరి ఎస్ ఐ ఆర్ లో పాల్గొనాలనాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ అనంతరం సర్పంచలు చిందం మల్లికార్జున, హరి బాబు,సింగిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,వల్లపు విజయ్,దండబోయిన బాలరాజు,పల్లెపాటి రవికుమార్ (కొండల్) నాగారం నరేష్,గుమ్ముల గణేష్,తదితరులు ఉన్నారు.



## స్మిత రెడ్డి డిజైనర్ స్టూడియో ప్రారంభించిన ఉప్పల్ మాజీ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి ):- ఉప్పల్ భగయత్ లో స్మితా రెడ్డి డిజైనర్ స్టూడియోను ఉప్పల్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి ప్రారంభించారు.శుక్రవారం జరిగిన డిజైనర్స్ స్టూడియో ప్రారంభోత్సవానికి రజితపరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు.యువత స్వయం ఉపాధి రంగాలలో రాణించాలని ఈ సందర్భంగా రజితపరమేశ్వర్ రెడ్డి సూచించారు.ఈ కార్యక్రమం లో యజమాన్యులు,స్మితారెడ్డి, కె. స్వాతి రెడ్డి, కె .స్మితి రెడ్డి, పి . లతా రెడ్డి, పి. స్వాతి రెడ్డి, పి. స్వప్నిక రెడ్డి, పి. నర్సి రెడ్డి, సల్ల ప్రభాకర్ రెడ్డి, వరాల విజయ్ రెడ్డి, పి .శ్రీనాథ్ రెడ్డి, కె. సాథ్విక్ రెడ్డి, జి .పాండు రంగారెడ్డి, సి .నర్సరెడ్డి జితేందర్ రెడ్డి, కన్నమైన నరేష్ ముదిరాజ్, సలీం, బాబి,మరియు ఇతరులు పాల్గొన్నారు.

## అల్లాపూర్‌లో ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా లక్ష్మణ్ గౌడ్



అల్లాపూర్ 31 జులై (వాయిస్ టుడే ): అల్లాపూర్ 255వ డివిజన్ అమాల్ బస్తీకి చెందిన మహ్మద్ ఖాజా కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకుడు లక్ష్మణ్ గౌడ్ పరామర్శించి, రెండు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులను అందజేశారు. ప్రమాదంలో కుమారుడు మృతి చెందడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబానికి భరోసా ఇస్తూ, చిన్నారుల భవిష్యత్తుకు అవసరమైన సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు. కుటుంబ సభ్యులు, స్థానికులు ఆయన సేవా భావాన్ని అభినందించారు.వారు మాట్లాడుతూ అల్లాపూర్ డివిజన్ ప్రజలకి ఏ సమస్యవచ్చిన నేను ఉన్నని ముందుకు వెళ్తానని.. ప్రజలకి షాదీ ముబారక్ కళ్యాణ్ లక్ష్మి.. పెన్షన్.. రేషన్ కార్డ్.. సంక్షమా పథకాలు ప్రజలకి అందజేస్తున్న ని తెలిప్యారు..ఎస్ ఐ ఆర్ హెల్ప్ డెస్క్ లు అల్లాపూర్ డివిజన్ ప్రతి బస్తి లో ఎస్ ఐ ఆర్ పరిషలించి హెల్ప్ డెస్కలో పని చేసే వారికీ కూడా ఏర్పాటు చేశామని.. బి ఎల్ ఓ లకు మరియు బి ఎల్ ఏ లకు భోజనాలు కూడా ఏర్పాటు స్టార్ట్ అయ్యినప్పటినుండి అయ్యే వరకు ఏర్పాటు చేస్తామని తెలిప్యారు.. కుల మతాల అతీతంగా.. హిందూ.. ముస్లిం.. ప్రతి ఒకరికి సహాయం చేస్తామన్నారు.. బండి రమేష్ కూకట్ పల్లి ఇంచార్జి నాకు ఇచ్చిన వారం అని తెలప్యారు.



## ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో పెద్ది అంత్యక్రియలు

**పోలీసుల గౌరవార్థం గాలిలోకి కాల్పులు..**

**అనంతరం చితికి నిప్పంటించిన కుమారుడు**

హనుమకొండ, జూలై 31(వాయిస్ టుడే):లి నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అంత్యక్రియలు ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశాలతో నర్సంపేట ఆర్డీవో ఉమారాణి నల్లబెల్లి లో నిర్వహించిన అంతిమ సంస్కారానికి హాజరై నివాళులర్పించారు. అంతిమయాత్రలో ప్రభుత్వ అధికారిక లాంఛనాల మధ్య పోలీసుల గౌరవ వందనం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు గాలిలోకి కాల్పులు జరిపారు. అనంతరం పెద్ది సుదర్శన్ రెడ్డి కుమారుడు తండ్రి చితికి నిప్పింటించాడు. అంతిమ యాత్ర లో ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, కుటుంబ సభ్యులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై అంతిమ నివాళులర్పించారు.



## తెలంగాణ రక్షణ సేన బి.సి. విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన గొరిగే నర్సింహా కురుమ

మేడిపల్లి/సికింద్రాబాద్, జూలై 31(వాయిస్ టుడే ప్రతినిధి): తెలంగాణ రక్షణ సేన బీసీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులైన సందర్భంగా గొరిగే నర్సింహా కురుమ పార్టీ అధినేత్రి, కల్వకుంట్ల కవిత అక్క ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి, ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా గొరిగే నర్సింహా కురుమ మాట్లాడుతూ... తనపై నమ్మకంతో ఈ బృహత్తర బాధ్యతను అప్పగించిన పార్టీ అధినేత్రి కవిత నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, బి.సి. వర్గాల సంక్షేమం మరియు హక్కుల సాధనకై నిరంతరం శ్రమిస్తానని స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో పార్టీని బహుజన వర్గాల్లో మరింత బలంగా తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో చెంగిచెర్ల డివిజన్ ముఖ్య నాయకులు బాపిరాజు, కుమార్, సతీష్, వినయ్ మరియు ఇతర నాయకులు, కార్యకర్తలు విశేషంగా పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.